క్లుప్తంగా

ఏటీవోను సన్మానించిన టీఎన్జీవో సభ్యులు



ఆర్మూర్‌టౌన్ : పట్టణంలోని ఎస్‌టీవో కార్యాలయంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ మహమ్మద్ తాజుద్దీన్‌ను శుక్రవారం టీఎన్జీవో ఆర్మూర్ అధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సభ్యులు తాజుద్దీన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో టీఎన్జీవో కార్యదర్శి విశాయి, సాయికుమార్, వికాస్, దీలీప్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



బాల్కొండ: మండలంలోని కిసాన్‌నగర్‌కు చెందిన 8మంది బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం బీఆర్ఎస్‌నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నాగభూషణం, మాజీ ఎంపీటీ సీ రామరాజు గౌడ్, బీఆర్ఎస్ నాయకులు శరత్ గౌడ్, రహీమొద్దీన్, ప్రసాద్‌రావు, గంగాధర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి బాలికల గురుకుల పాఠశాల తనిఖీ

బోధన్: ఎడపల్లి గురుకుల బాలికల పాఠశాలను తహసీల్దార్ దత్తాద్రి తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు, వంట గది, తరగతి గదులు, స్టోర్ రూంలో వంట సరుకులు, రికార్డులను పరిశీలించారు.కళాశాల నిర్వహణ, మెనూ ప్రకారం విద్యార్థుల భోజనం విషయంలో సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ గంగాశంకర్‌తో విద్యార్థుల మౌలిక సౌకర్యాల అవసరాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఉచితంగా కూరగాయల నారు

బాల్కొండ: ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సమీకృత ఉద్యాన అభివృద్ధి పథకంలో రైతులకు టమాట, వంకాయ, మిరప, క్యాబేజీ, కాలిఫ్లవర్ నారును ఉచితంగా అందిస్తున్నట్లు బాల్కొండ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి రుద్ర వినాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల రైతులు ఉద్యానవనశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కాలేజీలో వనమహోత్సవం



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఏఎంసీ చైర్మన్ నర్సయ్య, అధ్యాపకులు వెంకటేష్, మధు, రాజ్‌కుమార్, గంగాధర్, గంగారాం, వైష్ణవి స్వాతి, సుమతి తదితరులు పాల్గొన్నారు.

పల్లెదవాఖానా ప్రారంభం



బోధన్‌రూరల్ : మండలంలోని పెంటాకుర్దులో పల్లె దవాఖానాను శుక్రవారం గ్రామస్తులతో కలిసి సాలూర పీహెచ్‌సీ వైద్యులు రాజ్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో వీలేజ్ ఆఫీసర్ శృతి, మాజీ సర్పంచ్ వీరన్న పటేల్, శివ పటేల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

రాజ్యాధికారం కోసం కలిసి రావాలి



నందిపేట్(ఆర్మూర్): రాజ్యాధికారం కోసం విద్యావంతులు కలిసి రావాలని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ అన్నారు. నందిపేట మండల కేంద్రంలో శుక్రవారం డీఎస్‌పీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డీఎస్‌పీ నాయకులు ప్రేమ్, జిల్లా అధ్యక్షులు మహిపాల్, శ్రీకాంత్, భూమేష్, విక్రమ్, గంగాధర్, రాము, అనిల్, వికాస్, రవి, నితిన్, అశ్విత్, కిషన్, ప్రవీన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి

- బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో
- తాడ్‌బిలోలి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



ఆర్మూర్‌లో లబ్ధిదారుకు ప్రొసీడింగ్ కాపీని అందిస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజు



తాడ్‌బిలోలి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ మహతో

రెంజల్(బోధన్): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో సూచించారు. శుక్రవారం మండలంలోని తాడ్‌బిలోలిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని సూచించారు. గ్రామంలో మంజూరైన ఇళ్లు, నిర్మాణాలు ప్రారంభించిన లబ్ధిదారుల వివరాలనుజీపీ కార్యదర్శి రాఘవేందర్‌గౌడ్‌ను అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేసి ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకునేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇసుకను నిబంధనల మేరకు సరాఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, బిల్లులు పెండింగ్‌లో ఉండకుండా చూడాలని సంబంధిత హౌసింగ్ ఏఈ, కార్యదర్శిలను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రెండో విడతకు గుర్తించాలని సూచించారు.

లబ్ధిదారులు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలి

ఆర్మూర్‌టౌన్/మోర్తాడ్ : ఆర్మూర్‌లోని 13 వవార్డులో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మున్సిపల్ కమిషనర్ రాజు మాట్లాడారు. ఇళ్లు మంజూరైన పనులు ప్రారంభించిన ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. అలాగే 30వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. మున్సిపల్ అధికారులు శేఖర్, విజయ్, వార్డు అధికారులు పాల్గొన్నారు.భీమ్‌గల్ మున్సిపల్ పరిధిలో నిర్మాణం సాగుతున్న ఇళ్లను మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ పరిశీలించారు. ఇళ్ల నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు విడతల వారీగా డబ్బులు జమవుతున్నాయన్నారు.

ఇళ్ల నిర్మాణ వేగం పెంచాలి

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి మండలంలోని నాగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో రాజ శ్రీనివాస్ మాట్లాడారు. గ్రామంలో ఐకేపీ ద్వారా 17 మంది లబ్ధిదారులకు రూ. 19 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు. నిర్మాణ పనులు ప్రారంభించని వారు ఎవరైనా ఉంటే త్వరగా ప్రారంభించాలని సూచించారు. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ నిర్మాణ పనులు పూర్తయిన వారికి కొలతల ప్రకారం ప్రభుత్వ నిబంధనల మేరకు నిధులు విడుదల చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాగపూర్ పంచాయతీ కార్యదర్శి సంధ్య ఐకేపీ సీసీ నవీన్ వీవోఏ సుభాష్ కారోబార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పంట నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలి



కాలువను పరిశీలిస్తున్న అధికారి, నాయకులు

మోర్తాడ్: మండలంలోని గాండ్లపేట్ వద్ద ప్రతి వర్షాకాలం సీజన్‌లో వరద కాలువ నీటితో పంటలు నీట మునుగుతున్నాయని పంటలకు నష్టం వాటిల్లుతుందని రైతులు వాపోతున్నారు. రాష్ట్ర సహకార సంఘాల కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డికి సమస్యను విన్నవించడంతో ఆయన సూచనతో నీటిపారుదల శాఖ అధికారి, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ముంపు ప్రాంతంను పరిశీలించారు. వరద కాలువలో పూడిక పెరగడంతో పంటలు నీట మునుగుతున్నాయని తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆడెపు గంగాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి గిర్మాజి గోపి, నాయకులు భూమారెడ్డి, పుప్పాల అశోక్, నీరజ్, సాయిరాం, అశోక్, సంజీవ్, రాజేంద్రప్రసాద్, ప్రభుకుమార్, గుర్రం అశోక్, మూసాల నవీన్, గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకులు సమయపాలన పాటించాలి



అయిలాపూర్‌లో మాట్లాడుతున్న రవికుమార్

నందిపేట్/మాక్లూర్ (ఆర్మూర్): ఇంటర్ కళాశాలల అధ్యాపకులు సమయపాలన పాటించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి తిరుమలపూడి రవికుమార్ ఆదేశించారు. శుక్రవారం మండలంలోని అయిలాపూర్, మాక్లూర్ జూనియర్ కళాశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థుల హాజరును పరిశీలించారు. అనంతరం అధ్యాపకుల సమావేశంలో మాట్లాడుతూ కళాశాలలో మరింత వేగంగా అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగించాలన్నారు. పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షల ఫలితాల అనంతరం కళాశాలలో అడ్మిషన్లు పెంచేందుకు ఇంటింటికి వెళ్లి అధ్యాపకులు ప్రచారం నిర్వహించాలన్నారు. బస్సు సౌకర్యం లేని గ్రామాలు ఏమైనా ఉంటే వెంటనే తెలియపర్చాలన్నారు. ఆర్టీసీ అధికారులతో చెప్పి బస్సు సౌకర్యం కల్పింద్దామని ఆయన చెప్పారు. రెండో సంవత్సరం విద్యార్థుల తరగతులను ప్రణాళికతో నడిపించాలని ప్రిన్సిపల్ చిన్నయ్య, గంగారాంను ఆదేశించారు.

దొడ్డి కొమురయ్యకు ఘన నివాళి



బోధన్‌లో కొమురయ్య చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



ఆర్మూర్‌లోని సీపీఎం కార్యాలయంలో..



మోర్తాడ్‌లో ..

బోధన్/ఆర్మూర్‌టౌన్/మోర్తాడ్/నందిపేట్/రుద్రూర్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని శుక్రవారం పలు చోట్ల నిర్వహించారు. ఈసందర్భంగా బోధన్‌లో కురమ సంఘం మండల శాఖ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, ఆర్మూర్ సీపీఎం కార్యాలయంలో, మోర్తాడ్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫెడరేషన్, నందిపేటలో కురుమ సంఘం, పోతంగల్‌లో కుర్మ సంఘం ఆధ్వర్యంలో నాయకులు దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. నాయకులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ధర్నా



బోధన్‌లో ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు



ఆర్మూర్‌లో మాట్లాడుతున్న ప్రిన్స్

బోధన్/ఆర్మూర్‌టౌన్: పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజురీయింబర్స్ మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని శుక్రవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. బోధన్‌లో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఆర్.గౌతం కుమార్, ఆర్మూర్‌లో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు ప్రిన్స్ మాట్లాడారు. పట్టణాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలను బంద్‌నిర్వహించి, విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టారు. ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు ఫీజులు కట్టాలని ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు రావాల్సిన రూ.7200 కోట్ల బకాయిలను విడుదల చేయాలని లేనిచో సీఎం కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆర్మూర్ డివిజన్ ఉపాధ్యక్షుడు హుస్సేన్, నాయకులు సాయినాథ్ ,శ్రీకాంత్, ప్రశాంత్, రాజు, వినోద్, వీణ, స్వాతి, విష్ణుశ్రీ, సాయి, కల్యాణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలను పనిలో పెట్టుకోవద్దు



రుద్రూర్ : బడీడు పిల్లలను పనిలో పెట్టుకోవద్దని బోధన్ లేబర్ ఆఫీసర్ నరేందర్ రాజు సూచించారు. రుద్రూర్ మండల కేంద్రంలో శుక్రవారం ఆపరేషన్ ముస్కాన్–11 కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది జూలైలో ఆపరేషన్ ముస్కాన్ నిర్వహిస్తామన్నారు. మండల కేంద్రంలో బైక్ మెకానిక్ షెడ్డులో బాల కార్మికుడు పనిచేస్తుండగా గుర్తించిన బృందం సంబంధిత యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 14ఏళ్లలోపు పిల్లలను పనిలో ఉంచుకోవద్దని హెచ్చరించారు. ఆయన వెంట ఎస్సై పీటర్, కె. సతీష్, చైల్డ్ హెల్ప్ లైన్, ఎన్జీవో ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



నవీపేట : బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్(ఎల్‌డీఎం) అశోక్ చౌహాన్ మహిళలకు సూచించారు. మండలంలోని వివిధ గ్రామాలలోని 21 మహిళా సంఘాలకు మంజూరైన రూ. 2 కోట్ల రుణాలను ఆయన శుక్రవారం మండల కేంద్రంలోని యూబీఐ ముందు అందజేశారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం భూమేశ్వర్‌గౌడ్, యూబీఐ బ్రాంచ్ మేనేజర్ దినేష్ సప్కాల్, ఫీల్డ్ ఆఫీసర్ విశాల్, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా యూరియా అందించాలి



ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉండేవిధంగా చూడాలని బీజేపీ కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్ భవన్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సరైన నివేదిక పంపకపోవడంతో రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందన్నారు. సన్నరకం వడ్లు పండించిన రైతులకు బోనస్ ఇంకా రాలేదన్నారు.స్థానిక ఎన్నికల కోసమే రైతు భరోసా ప్రభుత్వం వేసిందన్నారు. కార్యాక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకుడు నూతుల శ్రీనివాస్, కలిగోట ప్రశాంత్, మందుల బాలు, లింగం, ఖాందేష్ ప్రశాంతలు పాల్గొన్నారు.

పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా పని చేయండి



బోధన్: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పార్టీ పటిష్టతకు కలిసికట్టుగా పనిచేయాలని ఎంఐఎం జాతీయ అధ్యక్షులు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం బోధన్‌లో ఇటీవల నూతనంగా నియమాకమైన పార్టీ పట్టణ కమిటీ ప్రతినిధులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. బోధన్‌మున్సిపాలిటీ పై పార్టీ జెండా ఎగురవేసే విధంగా కష్టపడాలన్నారు.వ్యక్తిగత విభేదాలను పక్కన బెట్టి ఐక్యంగా ముందుకెళ్లాలని సూచించారు. సమావేశానికి ముందు హజ్రత్ సయ్యద్‌షా జలాల్ బుకారి దర్గానుదర్శించారు. పట్టణ నూతన కమిటీ ప్రతినిధులను సన్మానించి అభినందించారు. ఎంఐఎం మలక్‌పేట్ ఎమ్మెల్యే అహ్మద్‌బిన్ బల్లాల, నిజామాబాద్ జిల్లా, నగర అధ్యక్షులు ఫయాజుద్దీన్, షకీల్ అహ్మద్ ఫాజల్, నిజామాబాద్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ మజీద్ ఖాన్, బోధన్ పట్టణ అధ్యక్షుడు మీర్ ఇలియాజ్ అలీ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ హబీబ్‌ఖాన్ తదితరులున్నారు.

నేటి చిత్రం



చిత్తడిగా మారిన రోడ్డు

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి 24వ వార్డులోని హనుమాన్ ఆలయ సమీపంలో చిన్న వర్షానికి రోడ్డు చిత్తడిగా మారింది. దీంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ శాఖ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. – సురేష్, మామిడిపల్లి

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

ఆర్మూర్ : 90102 44405 | బాల్కొండ : 96666 49049 | బోధన్ : 99636 95349

పారిశుద్ధ్య నిర్వహణ సిబ్బందిపై కమిషనర్ ఆగ్రహం



బోధన్‌లో అద్దె చెల్లించిన యజమానికి రశీదు అందిస్తున్న కమిషనర్ జాదవ్ కృష్ణ



భీమ్‌గల్‌లో స్ప్రేను పరిశీలిస్తున్న కమిషనర్

బోధన్: పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ 26,27, 32,33,34,35 వార్డుల్లో పర్యటించి పారిశుద్ధ్యం పరిస్థితులను పరిశీలించారు. పలు చోట్ల పారిశుద్ధ్య నిర్వహణ తీరుపై సంబంధిత ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని ఆదేశించారు. అనంతరం అంబేడ్కర్ చౌరస్తాలోని మున్సిపల్ కాంప్లెక్స్ వ్యాపార దుకాణాలను సందర్శించి యజమానులతో మాట్లాడారు. ఈ మున్సిపల్ కాంప్లెక్స్‌లో 27 దుకాణాలుండగా, అద్దె బకాయిలను వెంటనే చెల్లించి సహకరించాలని ఆయా దుకాణాల యాజమానులను సూచించారు. కమిషనర్ వెంట ఏఈ శ్రీనివాస్, ఆర్‌వో శ్రీనివాస్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఎత్తేశ్యాం ,ఉద్యోగులు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో గల సాంఘీక సంక్షేమ ప్రభుత్వ జూనియర్ కళాశాలను మున్సిపల్ కమిషనర్ రాజు తనిఖీ చేశారు. కళాశాలలో భోజనం ఏవిధంగా ఉందో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

మోర్తాడ్ : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ సూచించారు. శుక్రవారం ఆయన పట్టణంలోని వివిధ వార్డులలో సాగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.వైద్య ఆరోగ్య సిబ్బంది, వార్డు ఉద్యోగులు పాల్గొన్నారు.

బాల్కొండ : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ పోచంపాడ్ హెల్త్ ఎడ్యుకేటర్ మురళి అన్నారు. శుక్రవారం ముప్కాల్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. దోమలు నిల్వ లేకుండ చర్యలు తీసుకోవాలన్నారు.

హైదరాబాద్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు



మోర్తాడ్ నుంచి తరలివెళ్తున్న నాయకులు



బోధన్ నుంచి ..



రుద్రూర్ మండల కేంద్రం నుంచి..

మోర్తాడ్/రుద్రూర్/నందిపేట్/రెంజల్/బోధన్ : హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియంలో శుక్రవారం జరిగిన సామాజిక న్యాయ సమరభేరి సభకు ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విచ్చేశారు. ఈసమావేశానికి బాల్కొండ, బోధన్, ఆర్మూర్ నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్లారు.

కార్యవర్గం ఎన్నిక..

న్యాయవాద గుమస్తాల సంఘం..



బోధన్ : న్యాయవాద గుమస్తాల సంఘం బోధన్ శాఖ అధ్యక్షుడిగా జమీర్ ఖాన్, గుమస్తాల హౌజింగ్ సొసైటీ అధ్యక్షుడిగా భూమయ్య నూతనంగా ఎన్నికయ్యారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని కోర్టు ఆవరణలో సంఘ సభ్యులు నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను సన్మానించారు.సభ్యులు సందీప్, కైసర్ హుస్సేన్, శ్రీనివాస్, అహ్మద్, అన్వర్, శంకర్, కల్యాణ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

నిమిషాంబ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



బాల్కొండ : మండల కేంద్రంలోని నిమిషాంబ దేవి ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా శుక్రవారం నకాశీ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయప్రాంగణంలో అన్నదానం చేపట్టారు. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.

గంగమ్మా.. సల్లంగ సూడమ్మా



బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ వద్ద మత్స్యకారులు గంగమ్మా.. సల్లంగ సూడమ్మా అంటూ శుక్రవారం గంగమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గంగమ్మకు తెప్పోత్సవం నిర్వహించారు. చేపల వేట సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు పాల్గొన్నారు.

యూరియా కొరత లేదు

బాల్కొండ/ఆర్మూర్‌టౌన్/మోర్తాడ్/బోధన్/రుద్రూర్/కమ్మర్‌పల్లి: యూరియా కొరత లేదని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. శుక్రవారం బాల్కొండ సొసైటీలో ఎరువుల నిల్వను వ్యవసాయాధికారి లావణ్య పరిశీలించారు. ఆర్మూర్ సొసైటీపాటు పెర్కిట్, అంకాపూర్, గోవింద్‌పేట్ గ్రామాల్లో యూరియ పంపిణీని మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ పరిశీలించారు. ఎడపల్లి మండలం జైతాపూర్ సొసైటీ గోదాంలో ఎరువుల నిల్వలను ఏవో సిద్ధిరామేశ్వర్ తనిఖీ చేశారు. పోతంగల్ మండలంలోని విశాల సహకార సంఘం గోదాంలను ఏవో నిషిత తనిఖీ చేశారు. ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. మోర్తాడ్ మండలం శెట్‌పల్లి సహకార సంఘం పరిధిలోని దొన్కల్, ధర్మోరా, శెట్‌పల్లిలలో యూరియా నిలువలను వ్యవసాయాధికారి హరీష్ పరిశీలించారు. కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గిడ్డంగిలో యూరియా నిల్వలను వ్యవసాయాధికారి రమ్యశ్రీ పరిశీలించారు. ఈకార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.